క్లుప్తంగా

'పొత్తూరి'కి సన్మానం



అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ కార్యవర్గం, అడ్వకేట్లు

వేములవాడ: వేములవాడ కోర్టు ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా నియమితులైన పొత్తూరి అనిల్‌కుమార్‌ను సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి రజనికాంత్ ఆధ్వర్యంలో కార్యవర్గం, అడ్వకేట్లు ఘనంగా సన్మానించారు. అంతకుముందు అనిల్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అడ్వకేట్లు, కోర్టుసిబ్బంది అనిల్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

తంగళ్లపల్లిలో లఘుచిత్రం



హనుమాన్ ఆలయం వద్ద షార్ట్‌ఫిల్మ్ బృందం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో సోమవారం షార్ట్‌ఫిల్మ్ బృందం సందడి చేసింది. ఏఎస్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో డైరెక్టర్ అల్లు ఆర్.జే దర్శకత్వంలో ఫ్యామిలీ థ్రిల్లర్ కథతో షార్ట్‌ఫిల్మ్‌ను చిత్రీకరించారు. దాదాపు 85 శాతం సీన్లు తంగళ్లపల్లిలోనే తీస్తున్నట్లు అల్లు ఆర్.జే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జువ్వాడి నర్సింగరావు ఇంటివద్ద కొన్ని సన్నివేశాలు చిత్రీకరించగా గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. హీరో, హీరోయిన్లుగా మండలవాసులే నటిస్తుండడం విశేషం.

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



మర్రిపల్లిలో మొక్క నాటుతున్న ప్రత్యేకాధికారి

వేములవాడరూరల్: వేములవాడ మండలం మర్రిపల్లిలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీరాజం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అన్ని గ్రామాల్లో ప్లాంటేషన్ పూర్తిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఆశాకార్యకర్తలు, ఏ ఎన్ఎంలు, కార్యదర్శి వినోద్ ఉన్నారు.

రేపు హుండీ లెక్కింపు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయ హుండీని ఈనెల 10న లెక్కించనున్నట్లు ఆలయ ఈవో మారుతి తెలిపారు. ఉదయం 10 గంటలకు లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట: ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి గీతారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ ఇనిస్టిట్యూట్‌లో సోమవారం శిక్షణపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద యువత, నిరుద్యోగులు, విద్యార్థుల కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. శిక్షణతోపాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్ల పేర్కొన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ వెంకటలక్ష్మి, మాజీ ఎంపీటీసీ పందిర్ల నాగరాణి, ప్రిన్సిపాల్ మజీద్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

తంగళ్లపల్లి: మండలంలోని అంకుషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోడం లక్ష్మీబాయి, కేతిరెడ్డి వేణుమాధవ్, అనుముల మల్లయ్య, ఒద్యారం మధుసూదన్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కాసరపు జనార్దన్, మాజీ సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ నాంపెల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: మండలకేంద్రంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేటలో వైఎస్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



బోయినపల్లి మండలకేంద్రంలో..

మహానేతకు ఘన నివాళి

సిరిసిల్లటౌన్: దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివని టీపీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని గాంధీచౌక్‌లో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల సంక్షేమానికి వైఎస్సార్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం పార్టీనేతలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, సంగీతం ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, మ్యాన ప్రసాద్, కాముని వనిత, వెల్మల స్వరూప, రాగుల జగన్, యెల్లె లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: చింతాల్‌ఠాణాలో వైఎస్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. నాయకులు చొక్కల రాము, దేవరాజు, రాజమల్లు, శ్రీనివాస్, రాము, ప్రశాంత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలవేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నర్సింగం గౌడ్, చుక్క రాజశేఖర్, మచ్చ శ్రీనివాస్, మిరాల శ్రీనివాస్ యాదవ్, బైరినేని రా ము, పెద్దూరి తిరుపతి, శ్రీకాంత్ గౌడ్, అరెపల్లి బా లు, చెన్నమనేని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లటౌన్: గాంధీచౌక్‌లో వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

బోయినపల్లి: బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, డీసీఎమ్మెస్ డైరెక్టర్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు బోయిని ఎల్లేశ్, జంగ సత్యం, నాగుల వంశీ, శాలివాహన శ్రీనివాస్, ఏనుగుల ప్రశాంత్, డబ్బు వెంకటరెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, ఎండీ. హుస్సేన్, నిమ్మ వినోద్, బాబు, దూస జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అనతరం కేక్ కట్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్, నాయకులు ఎడబోయిన ప్రభాకర్, రాజు, రాజు గౌడ్, పర్శరాములు, గంగి స్వామి, భూమరా జం, నాంపల్లి, దేశెట్టి రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలోని పాత బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు లింగం గౌడ్, గిరిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, దేవయ్య, బుచ్చాగౌడ్, రాజేశం, బండారి బాల్‌రెడ్డి, మెండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడఅర్బన్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎల్లారెడ్డిపేటలో వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తంగళ్లపల్లిలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ముస్తాబాద్: దివంగత సీఎం వైఎస్సార్ జయంతి సందర్భంగా ముస్తాబాద్, గూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు గజ్జెల రాజు, రాజిరెడ్డి, పెద్దిగారి శ్రీనివాస్, మిర్యాల్‌కార్ శ్రీని వా స్, దీటి నర్సింలు, గుండెల్లి శ్రీనివాస్, తలా రి న ర్సింలు, నరేశ్, విజయ్, రాజేశం, కొండల్‌రెడ్డి, బా లసాని శ్రీను, సత్తయ్య, భాను, బాల్‌రెడ్డి, రమణా రెడ్డి, ప్రశాంత్, అనిల్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 17.8 మి.మీ వర్షపాతం నమోదు

సిరిసిల్లటౌన్: జిల్లావ్యాప్తంగా సోమవారం 17.8 మి.మీ వర్షపాతం నమోదైంది. రుద్రంగి 12.7, చందుర్తి 40.9, వేములవాడ రూరల్ 12.7, బోయినపల్లి 4.9, వేములవాడ 31.7, సిరిసిల్ల 35.8, కోనరావుపేట 4.7, వీర్నపల్లి 7.6, గంభీరావుపేట 4.8, ముస్తాబాద్ 35.6, తంగళ్లపల్లి 26.1, ఇల్లంతకుంట 13.3 మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది.

విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతాం

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి, శాంతినగర్ గ్రామాల్లో సోమవారం బండి సంజయ్ కుమార్ పర్యటనలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్‌ను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. గతంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై మాట్లాడిన బండి సంజయ్ ఇప్పుడు నీట్ పరీక్ష లీకేజీపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గు చేటని, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు.

విద్యుత్ మోటారు చోరీ

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేటకు చెందిన రైతు ఏలేటి అనంతరెడ్డి విద్యుత్ మోటారు చోరీకి గురైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతరెడ్డికి ఎల్లమ్మ ఆలయ సమీపంలో పొలం ఉంది. కాగా సమీపంలోని కెనాల్ నుంచి పంపుసెట్ ద్వారా పొలానికి నీరు అందిస్తున్నాడు. ఆదివారం రాత్రి పొలానికి నీరు పెట్టి ఇంటికొచ్చాడు. సోమవారం తెల్లవారుజామున వెళ్లిచూడగా నీటి పైపును కట్‌చేసి గుర్తు తెలియని వ్యక్తులు పంపుసెట్‌ను చోరీ చేసినట్లు తెలిపాడు.

కోతుల దాడిలో వ్యక్తికి గాయాలు

ముస్తాబాద్: మండలకేంద్రానికి చెందిన పూల శంకర్ కోతులదాడిలో గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్తున్న శంకర్‌పై కోతులు దాడిచేసి గాయపర్చాయి. చికిత్స నిమిత్తం శంకర్‌ను పోతుగల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ

సిరిసిల్లటౌన్: యవత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ అన్నారు. శుక్రవారం మీకోసం కార్యక్రమాన్ని పట్టణం శాంతినగర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి సీఐ హాజరై ప్రజలతో మాట్లాడారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవి తా లను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలై ఇతరులకు కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు వైస్‌చైర్మన్ అడ్డగట్ల మురళి, కౌన్సిలర్ రెడ్యానాయక్, వార్డు పెద్దలు నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, వెంగళ లక్ష్మినర్సయ్య,మడుపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్య కారకులను సస్పెండ్ చేయాలి



సిరిసిల్ల కల్చరల్ : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సిరిసిల్లకల్చరల్: అశ్వారావుపేట ఎస్సై ఆత్మహత్యకు కారణమైన వారిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి తంగళ్లపల్లి వెంకటి డిమాండ్ చేశారు. సోమవారం కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పని ఒత్తిడితో పాటు ఉన్నతాధికారుల వేధింపుల కారణంగానే శ్రీనివాస్ ఆత్మహత్య పాల్పడ్డాని ఆరోపించారు. ఎస్సై ఆత్మహత్యకు కారణమైన ఉన్నతాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. న్యాయవాదులు నర్మెట రమేశ్, అంకని మురళి, వాతపు మౌళి, కడగండ్ల తిరుపతి,, బర్ల శ్రీనివాస్, కొలపురం మహేందర్, కొమ్ము కృష్ణ, రాజేశ్, కర్రావుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: దళిత ఉద్యోగి, అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన అగ్రవర్ణ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.

'వాసరవేణి'కి పురస్కారం అందజేత



పురస్కారం అందుకుంటున్న పర్శరాములు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన రచయిత, బాలసాహితీవేత్త, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పర్శరాములు సిద్ధప్ప వరకవి విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్నారు. సోమవారం శాలివాహన చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో పురస్కారాన్ని అందజేశారు. పర్శరాములు 400లకు పైగా పుస్తకాలను రచించారు. 50కి పైగా కథలు రాశారు. బాల సాహిత్యంలో పరిశోధనలు చేయడంతో ఆయనను ఈ అవార్డుకు ఎంపికచేశారు. గతంలోనూ జాతీయ అవార్డులు అందుకున్నారు. ఆయన అవార్డు రావడంపై పలువురు కవులు, రచయితలు హర్షం వ్యక్తంచేశారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



వీర్నపల్లి: జెండా ఎగురవేస్తున్న నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని పోచెట్టిపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ థామస్ మాదిగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో పాటు అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పార్టీ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. మ్యాకల బాబు, సంతోష్, భూమయ్య, శంకర్, లక్ష్మి, భూదవ్వ, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి మండలకేంద్రంలో..

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు గద్దరాశి భగవంతం మాట్లాడారు. పొత్తూరి రాములు, ఎల్లం, శంకరయ్య పాల్గొన్నారు.

11న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక



మాట్లాడుతున్న బియ్యంకార్ శ్రీనివాస్

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో ఈనెల 11న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. తరుచూ విద్యుత్ అంతరాయం, లోవోల్టేజీ, ఓవర్ లోడు, బిల్లుల పేరు మార్పిడి, వ్యవసాయ విద్యుత్ సరఫరాలో సమస్యలు వంటి సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదుల అందించవచ్చన్నారు. తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు చీకోటి అనిల్ కుమార్, కుసుమ గణేశ్, బోగి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీని కలిసిన హరీశ్



బోయినపల్లి: వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్‌శాఖకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని సోమవారం బీజేవైఎం మండల అధ్యక్షుడు కొనుకటి హరీశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీకి ఆయన బాలరాముని విగ్రహాన్ని బహూకరించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



వేములవాడ మూలవాగు బ్రిడ్జివద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

వేములవాడ: దాదాపు 40 ఏండ్ల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వేములవాడ మూలవాగు బ్రిడ్జి సమీపంలో సోమవారం కనిపించిందని టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. మృతుడు అనారోగ్యంతో చనిపోయినట్లు తెలుస్తుందని, పేరు కనకయ్య అని మాత్రమే తెలిసిందన్నారు. మిగతా వివరాలు తెలియవన్నారు. ఎవరైనా గుర్తు పడితే వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు చెప్పారు.

ధర్నాలు.. నిరసనలు



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆసాములు

సిరిసిల్లటౌన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సోమవారం కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ ఆధ్వర్యంలో పలువురు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. గృహజ్యోతి, కొత్తరేషన్ కార్డులు, పెన్షన్లు, పోడు భూములు, అభయహస్తం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. త్వరగా పరిష్కరించకుంటే ఈనెల 15 నుంచి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

విద్యుత్ సబ్సిడీ అందించాలి

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీ అందించాలని ఆసాములు దూస రామకృష్ణ, శ్రీనివాస్, రాజు, వెంకటేశం కోరారు. తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించి మాట్లాడారు. ఏడు నెలలుగా పనులేక 12 మంది నేతకార్మికులు ఆత్మహత్యలకు పాలపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

పరిహారం ఇవ్వాలి

జిల్లా కేంద్రం శివారులోని పెద్దూరు రెండో బైపాస్‌రోడ్డులో మెడికల్ కాలేజీకి కేటాయించిన భూమిలో రైతులకు సంబంధించిన 36 ఎకరాలు ఉన్నాయని, వారికి పరిహారం అందించాలని కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ కోరారు. బాధిత రైతులతో కలిసి కలెక్టర్‌కు విన్నవించారు. గొడుగు మల్లేశం, నాగుల లక్ష్మి, లింగంపల్లి అశోక్, ఎనగందుల ప్రేమల, తిరుపతి పాల్గొన్నారు.

చెరువును రక్షించాలి

కోనరావుపేట మండలం వట్టిమల్లలోని రంగనాయిని చెరువును కబ్జాకోరల్లో నుంచి కాపాడాలని గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించారు. 50 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉండేదని, కొందరు దాదాపు 45 ఎకరాలు కబ్జా చేశారన్నారు. ఆ భూముల్లో 30 బోర్లు వేసి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ఆ చెరువును రక్షించాలని గ్రామస్తులు తిరుపతి, గంగయ్య, నారాయణ, రాజు, సతీశ్ కోరారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



వెంకటాపూర్‌లో అర్బన్ లైన్‌ను ప్రారంభిస్తున్న కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు, లూజ్‌వైర్లు, లోవోల్టేజీ లాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, అందులో భాగంగానే అర్బన్ లైన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన అర్బన్ లైన్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమున్న చోట ఓవర్‌లోడ్, లో వోల్టేజీని సమస్య పరిష్కారానికి అర్బన్‌లైన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సెస్ ఏడీ, సెస్ ఏఈ పృథ్వీధర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.